# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప ఆదివారం 26 నవంబర్ 2023


## జిల్లాలో యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

### - ఓరు నమోదు కోసం వచ్చిన అన్ని పత్రాలు పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలి- కలెక్టర్ గిరీష పీఎస్



రాయచోటి, నవంబరు 25, ప్రభాతవార్త: జిల్లాలో యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియోకాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఓటరు జాబితా సవరణపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, బీఎల్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18, 19 వయసు ఉన్న యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి తగు విధంగా అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా జిల్లాలో అర్హులైన ఓటర్లు వంద శాతం నమోదు కావాలని అందుకు మండలాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరిని ఓటరుగా ఎన్‌రోల్ చేయించాలన్నారు. ఫారం-6, 7, 8లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్‌డేట్ చేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డీఆర్వో సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడప అభివృద్ధికి నిధులా..

# లేక అంజాద్‌బాషాకా..

### - ఈ నాలుగేళ్ల పాలనలో సంపాదించిన ఆస్తులు తేల్చి చెప్పలి..

### - కడప టీడీపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి



కడప వైద్యవిభాగం, నవంబరు 25, ప్రభాతవార్త: ఈ మధ్య వైసీపీ వారు కొత్త యాత్ర మొదలుపుట్టారు. సాధికారిక బస్సు యాత్ర పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కడప టీడీపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి అన్నారు.

# భూపంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం





### - గాలివీడులో జరిగిన పేదలకు భూముల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, నవంబర్ 25(ప్రభాతవార్త): ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూపంపిణీతో శాశ్వత ప్రయోజనం కలుగుతుందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో జరిగిన అసైన్‌మెంట్ భూములు, ఇనాం భూముల పట్టాల పంపిణీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గాలివీడు మండలంలో తొలివిడతగా అసైన్‌మెంట్ కమిటీకి సంబంధించి 118 పట్టాదారులకు గాను 141.36 ఎకరాల విస్తీర్ణపు భూములకు పట్టాలు అందజేసి వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు. త్వరలో అసైన్‌మెంట్ రెగ్యులరైజ్ చట్టం ద్వారా 4753 మంది రైతులకు 7982 ఎకరాల విస్తీర్ణఆన్ని పట్టాలుగా అందజేయడం జరుగుతుందన్నారు.

పేదల భూపంపిణీపై గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు: గత ప్రభుత్వం పేదలకు భూపంపిణీపై చొరవ చూపలేదన్నారు. 2004-2009 కాలంలో వైఎస్ఆర్ హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని, తరువాత ఒక ఏడాది భూపట్టాల పంపిణీ జరిగిందని, తరువాత పంపిణీ జరగలేదన్నారు. ఇపుడు జగన్ పాలనలో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ జరుగుతోందన్నారు. అన్ని హక్కులతో ఇస్తున్న భూములను ఎటువంటి పరిస్థితుల్లోనూ అమ్ముకోరాదన్నారు. పట్టాలు పొందవారు అధికారులకు కానీ, సిబ్బందికి కానీ, దళారులకు కానీ ఎవరికీ డబ్బులు ఇవ్వకూడదన్నారు.

బడుగు, బలహీనవర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట: బడుగు, బలహీనవర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపేట వేసిందన్నారు. పార్టీ పదవుల్లో సైతం అగ్రస్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ గాలి శ్రీనివాసులు, మండల జేసీఎస్ కన్వీనర్లు ఖాదర్‌మొద్దీన్(ఎస్‌కె), వెంకటరెడ్డి, సర్పంచులు ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, నారాయణ, సచివాలయ కన్వీనర్లు వెంకటాద్రి, హరినాథరెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్లు బసిరెడ్డి, రమణారెడ్డి, వైసీపీ నాయకులు వేణుగోపాల్, భానుమూర్తిరెడ్డి, సచివాలయ కన్వీనర్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రసాదంతో ముగిసిన బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

బ్రహ్మంగారిమఠం, నవంబర్25 ప్రభాతవార్త :జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 415వ జయంతి ఉత్సవాలు మహాప్రసాదంతో ఉత్సవాలు ముగిసాయని ఆలయ ఫిట్ పర్సన్ శంకర బాలాజీ తెలిపారు. శనివారం ఉదయం శ్రీ గోవిందమాంబ , బ్రహ్మంగారి సతీసమేతంగా మఠం మాఢవీధులలో ఊరేగింపు ను దర్శించుకుని భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటాద్రిస్వామి, ధర్మపత్ని, వీరభద్రయ్య , ధర్మపత్ని, వీరంబొట్లయ్య ధర్మపత్ని,దత్తాత్రేయ ధర్మపత్ని , గోవింద స్వాములు హోమాల కార్యక్రమంలో కూర్చుని పూజా కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం జయంతి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు, కందిమల్లాయ పల్లె పుర ప్రజలకు మహాప్రసాదం అందజేశారు. రాత్రికి మహిళలచే సహస్ర దీపాలంకరణలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు.



## రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి




## నీరు-చెట్టులో

# అవినీతి ఊట

### - శీతాకాలంలో జీవిస్తాయి.. వేసవిలో మరణిస్తాయి
### - లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు మట్టి పాలు
### - పరిరక్షణ లేదు.. పర్యవేక్షణ లేదు..- నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం

ఓబులవారిపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నీరు-చెట్టు అనే కార్యక్రమాన్ని అధోగతి పాలవుతోంది. అవినీతి, అక్రమాలకు రాచబాట వేస్తోంది. ప్రభుత్వం సంకల్పానికి తూట్లు పొడుస్తోంది. ప్రజా ప్రతినిధుల ఉదాసీనత ప్రజల్లో చైతన్యం కొరవడడంతో ఉపాధి హామీ అధికారులు ఆడింది ఆట, పాడింది పాటగా వీరి పనులు సజావుగా సాగుతున్నాయి. అధికారులు పరిరక్షన లోపం వాటికి పరిరక్షణ శాపంగా మారింది. వర్షాకాలం వస్తే రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు చిగురించి జీవిస్తాయి. వేసవి కాలంలో ఆ మొక్కలు ఎండిపోయి మరణిస్తాయి. వీటికి పరిరక్షణ కోసం వాటిని నాటేందుకు ప్రభుత్వ నిధులు రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ ధనానికి గండి కొడుతున్నాయని విమర్శలున్నాయి. మొక్కలు నాటిన తరువాత కొన్ని రోజులు వాటిని రక్షణగా చూస్తారు. ఆ తరువాత మరుస్తారన్న విమర్శలు లేకపోలేదు. ఉపాధి హామీ పథకం ద్వారా నీరు చెట్టు కార్యక్రమం నీరుగారుతోందనే చెప్పవచ్చు. ఈ నీరు చెట్టు కార్యక్రమంలో అవినీతి ఊట 1996లో జల సంరక్షణ భూ సంరక్షణ అనే కార్యక్రమం ద్వారా వేల ఎకరాల్లో చెట్లు నాటించి ఉద్యానవనాల అభివృద్ధికి దోహదపడ్డారు. అయితే కొన్ని కాలక్రమేనా ఆ చెట్లు కూడా అంతరించిపోయాయి. ప్రస్తుతం చెట్లు లేకపోవడంతో గ్లోబల్ కార్బన్ ఆక్సైడ్ పెరిగి ఆక్సిజన్ తగ్గిపోవడంతో వాతావరణంలో కూడా మార్పులు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు నీరు-చెట్టు కార్యక్రమాన్ని సజావుగ సాగించి ఆ పనులపైన ప్రక్షాళన చేపట్టి కార్యక్రమాన్ని వేగవంతం చేయించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# మద్యం పాలసీ కేసులో... వాసుదేవరెడ్డి ఫిర్యాదు

## నిజమైతే ఐఎఎస్ అధికారి అజయ్‌కల్లంరెడ్డిపై కేసు ఎపి సిఐడికి జగన్‌రాజు డిమాండ్



## వైఎస్సార్‌పార్టీ అభివద్దికి తోడ్పాటు అందించండి

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవి.పల్లె, నవంబరు 25 ప్రభాతవార్త: వైఎస్సార్ పార్టీ నాయకులు , కార్యకర్తలు వైకాపా అబివద్ధికి మరింత కషిచేసరాబోయే ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం కేవి.పల్లెలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలు కీలకమైనదన్నారు. నాయకులు గ్రామాలలో పర్యటించి ఓటర్ల నమోదుకు చేపట్టాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికి అందిస్తున్నామన్నారు. గత ఎన్నికల కన్నా ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడానికి కషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి, పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సైఫుల్లాఖాన్, మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, పీలేరు ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, సర్పంచిలు, ఎంపీటీసీలు, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



# మానవతా హృదయంతో శ్రమించే ప్రతి పేదవాని కోసం స్పందిస్తా

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గం లో మానవతా హృదయంతో శ్రమించే ప్రతి పేదవాని కోసం న్యాయం గా నైనా అన్యాయంగా నైనా స్పందిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భరోసా కల్పించారు. ప్రొద్దుటూరు మార్కెట్ మర్చంట్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు వారు సూచించిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్లో వ్యాపారం చేసుకొనుచున్న వివిధ రకాల వ్యాపారస్తులకు మున్సిపాలిటీ ద్వారా తగిన గుర్తింపును కల్పిస్తూ డిసెంబర్ 21 సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గుర్తింపు కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. శివాలయం సెంటర్లో ఉన్న కూరగాయల మార్కెట్ గతంలో వ్యాపారం చేసుకునే వారికే నూతన కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేసుకునేందుకు మున్సిపల్ కౌన్సిల్ మనం కొరకు వచ్చే అజెండాలోనే పొందుపరుస్తామని తెలిపారు నూతన కూరగాయల మార్కెట్ అభివృద్ధిపై సూచనలు స్వీకరించేందుకు వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అధ్యక్షతన సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు మార్కెట్ ను రెండు బ్లాకులుగా విభజించి వ్యాపారం చేసుకునేందుకు వీలుగా నిర్మిస్తామన్నారు ఒక బ్లాకులో హోల్సేల్ వ్యాపారులు చిన్న వ్యాపారులు ఉండే విధంగా మరొక బ్లాక్లో ఆకుకూరలు అమ్మేవారిని ఒకే చోట కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం వేలంపాట లేకుండా మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్ వ్యాపారులకే వేలంపాట వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడంలో పాత వారికే స్థానం కల్పించడంలో ఎటువంటి అనుమానం వద్దని భరోసా కల్పించారు. తిరిగి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముందుగా మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు తమ విన్నపాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ దృష్టికి తెచ్చారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మార్కెట్ మర్చంట్ వ్యాపారస్తుల అసోసియేషన్ అధ్యక్షులు వలి భాష ప్రధాన కార్యదర్శి కాసిం కోశాధికారి మహేంద్రనాథ్ గౌరవాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దాదా పీర్ ఉపాధ్యక్షులు షబ్బీర్ సుబహాన్ వేణుగోపాల్ రెడ్డి ఖాజా మొహిదీన్ సహాయ కార్యదర్శి అల్లా బకాష్ ఖాజావలి మీడియా కోఆర్డినేటర్లు యాకూబ్ వెంకటరాజా అప్సర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయోధ్య అక్షింతల శోభాయాత్ర

పోరుమామిళ్ల,, నవంబర్25ప్రభాతవార్త : పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి పోలీసు స్టేషన్ వరకు అయోధ్య అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్లకు సంబంధించిన అయోధ్య అక్షింతలు శోభాయాత్రకు రావడం శుభసూచకమన్నారు. ఈయాత్రలో పాల్గొన్న శోభాయాత్రను జయప్రదం చేసినందుకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తా గిరి ప్రణీత్‌రెడ్డి, ఎస్ఐ గంగన్న, సురేష్ బాలుడు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరాజుపల్లెలో దొంగతనం

చిట్వేలి, నవంబరు 25 ప్రభాతవార్త
చిట్వేలి మండల పరిధిలోని వెంకటరాజుపల్లె ఎస్‌సి కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన దొంగతనంపై కేసు నమోదైనట్లు స్థానిక ఎస్ఐ సుభాష్‌చంద్ర శనివారం తెలియపరిచారు. చలమాల నారాయణమ్మ భర్త నరసింహులు ఇంటిలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు, బీరువాను పగులగొట్టి మూడు తులాల బంగారాన్ని దొంగలించారని దాని విలువ సుమారు 80 వేలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. బాధితులు ఇచ్చిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌చంద్ర వివరించారు.

## చిట్వేలిలో సహస్ర దీపోత్సవ కార్యక్రమం

చిట్వేలి, నవంబరు 25 ప్రభాతవార్త
రాముడు జన్మస్థలమైన అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవ సందర్భంగా ప్రజల్లో రామభక్తి భావన పెంపొందించడానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ అభినవ కల్యానంద భారతిస్వామి పేర్కొన్నారు. శనివారం చిట్వేలి గ్రామ పరిధిలోని మారమ్మ ఆలయం వద్ద సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు శ్రీరామ సీతా లక్ష్మణ వేషదారణ అలంకరించి గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం శాస్త్రీయ నృత్య ప్రదర్శన, సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వరప్రసాద్, గుంటి శేషయ్య, పల్లె సురేష్, కృష్ణకిషోర్, యోగేష్ ప్రభుజీ, ఆలయ పూజారి నాని, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మహిళా శక్తితో మహిళల జీవితాలలో వెలుగులు

**- బూతు కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, నాగరాజు**

కలికిరి, నవంబరు 25, ప్రభాతవార్త:
మాజీ ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మహిళా శక్తి కార్యక్రమం మహిళల జీవితాల్లో వెలుగు నింపడమే కాకుండా వారి భవిష్యత్తుకు బంగారు బాట కానున్నదని కలికిరి పంచాయతీ తెదేపా బూతు కన్వీనర్లు ఎన్.మధుసూదన్‌రెడ్డి, నాగరాజులు అన్నారు. శనివారం తన బూతు పరిధిలోని ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు చేపట్టనున్న కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం బాబూ ష్యూరిటీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబునాయుడు ప్రకటించిన అన్ని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## దాడిలో గాయపడిన బాలికను పరామర్శించడం అభినందనీయం



కడప వైద్యవిభాగం, నవంబరు 25, ప్రభాతవార్త: అనంతపురంలో ఏపీపీ కుటుంబ దాడిలో గాయపడిన మైనార్టీ బాలికను అధికార పార్టీ మైనార్టీ నాయకులు ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ గౌసుల్ ఆజం, రాష్ట్ర మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారులు హబీబుల్లాలతో పాటు పలువురు మైనార్టీ నాయకులు, స్థానిక శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించడం అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. కుల మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా స్పందించి సదరు ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

అట్లూరు,నవంబర్ 25 ప్రభాతవార్త;
కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామ పంచాయితీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపిడిఓ సుజాతమ్మ తెలిపారు. అనంతరం శనివారం ఆమె మాట్లాడుతూ కార్యక్రమంలో బాగంగా రెడ్డిపల్లె,కొండూరు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించామన్నారు. ఆదివారం ఉదయం కుంభగిరి,తంబల్లగొంది గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు కార్యదర్శులందరూ అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు.



## రాజీవ్‌నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

జమ్మలమడుగు, నవంబరు 25, ప్రభాతవార్త: జమ్మలమడుగు మండలం గూడెం చెరువు గ్రామం రాజీవ్ నగర్‌లో తాగునీరు, రోడ్లు, విద్యుత్తు మరియు పారిశుద్ధ్యం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో డీఎల్పీఓ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత నెలలో జరిగిన జేకేసీ కార్యక్రమంలో కలెక్టరుకు రాజీవ్ నగర్ వార్డు మెంబరు శ్రీమతి మంచాల సునీత ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించినా ఇంత వరకు ఎటువంటి సమస్యలు పరిష్కారం కాలేదని ఇప్పటికైనా తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిశోర్, కందుల నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## రబీలో సాగు చేసిన శనగ, నువ్వు పంటలు పరిశీలించిన ఏవో

జమ్మలమడుగు, నవంబరు 25, ప్రభాతవార్త: ముద్దనూరు మండలంలోని నల్లబల్లె రెవెన్యూ గ్రామంలో రబీలో సాగు చేసిన శనగ మరియు నువ్వు పంటను పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొద్ది మంది రైతులు తమ పొలాల్లో నీరు కట్టి సాగు చేసిన పంటలను పరిశీలించి వారికి సలహాలు, సూచనలు చేశారు. శనంగ పంట మొలక శాతం బాగా ఉన్నప్పటికీ పచ్చపురుగు ఉధృతి తీవ్రంగా ఉందన్నారు. కావునా తగు నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. పలు రకాల మందుల మోతాదు తదితర పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆర్బీకే సిబ్బంది హరికృష్ణ పాల్గొన్నారు.

## ఎంపీ ఎమ్మెల్యే నిధులతో పంట పొలాల వద్దకు తారు రోడ్డు నిర్మించాలి- దళిత రైతుల మొర..



ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 25, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం జీవీ పురం గ్రామానికి చెందిన దళిత రైతులకు దాదాపు వంద కుటుంబాలకు 500 ఎకరాలపైనే ప్రభుత్వం భూములను మంజూరు చేసింది. వారి జీవనాధారం వ్యవసాయం కాబట్టే వర్షాకాలంలో పంట పొలాల వద్దకు వెళ్లాలంటే ఎటు చూసినా బురద ఉండడంతో పండించిన పంట అరటి, బొప్పాయి ఇతర పంటలు మార్కెట్‌కు తరలించాలంటే వాహనదారులు పంట పొలాలకు కాకుండా నిరాకరించడం పండించడం ఫలితం పొలాల్లోనే పాడైపోవడంతో కొంత మంది రైతులు అప్పుల బాధలో కూరుకుపోతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తున్నారు. వర్షం వస్తే ద్విచక్ర వాహనాలు కానీ సైకిళ్లు కానీ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని ఎంపీ, ఎమ్మెల్యే మిథున్‌రెడ్డి శ్రీనివాసులు చొరవ చూపి వారి నిధులు ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టే దళిత రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని దళిత రైతులు కోరుతున్నారు.

## కేపీ ఉల్లి పంటను పరిశీలించిన జిల్లా అధికారి



దువ్వూరు, నవంబరు 25, ప్రభాతవార్త: మండల పరిధిలో కేపీ ఉల్లి పంటను జిల్లా ఉద్యానవనశాఖాధికారి మైకల్ రాజు శనివారం పరిశీలించారు. ఆయన మదిరేపల్లి, చిన్నసింగనపల్లె, చల్లబసాయిపల్లె గ్రామాల్లో కేపీ ఉల్లి పంటను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేపీ ఉల్లి పంటకు కొన్ని చోట్ల చుట్ట తెగులు, వైరస్ వంటి తెగుళ్ల వచ్చాయని వీటికి శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం తామర పురుగు నివారణకు ప్రివానిల్, మెగాసిన్ రెండూ కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులు సాగు చేసేదానికంటే ముందు దుక్కిలో ట్రైకోడర్మ్‌కల్చర్ వేసుకున్నచో వేరుకుళ్ల తెగులు నివారించవచ్చన్నారు. అలాగే పలువురు రైతులు కేపీ ఉల్లి కొనుగోలుకు ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని ఉద్యానవనశాఖాధికారి తెలిఎపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఉద్యానవన అధికారి రామకృష్ణ, వీహెచ్ఏలు గంగ, ఈశ్వరీ, మహేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ముందస్తు సెమిక్రిస్మస్ వేడుకలు




బద్వేలు అర్బన్ , నవంబర్25ప్రభాతవార్త : పట్టణంలోని సీసీఎస్ ఐ సెయింట్‌పాల్ పట్టణ ఆలయ యవనస్తుల ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘ అభిషక్త గురువు ఐజక్ మాట్లాడుతూ దావీదుపట్టణమందు నేడు పుట్టారని, క్రీస్తు జన్మదినం సత్యాలను , జనన ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. అనంతరం రెవ ఎం.ఎఫ్.ఎస్ ఆనందకుమార్ ప్రార్థనలు చేశారు. అలాగే సండేస్కూల్ విద్యార్థుల నృత్యాలు, క్రీస్తు పుట్టుక, నాటికలు నిర్వహించారు. అలాగే లక్కినేని వినయ్ పాడిన పాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో రెవ. రజిత్, సంఘసెక్రటరీ ఎడ్వర్డ్, ట్రెజరర్ కుమార్, ప్రేమ్ స్వరాజ్, యూత్ కౌన్సిల్ మెంబర్ జ్యోతి, సిరంగి దేవానందం, మహిళా విభాగం అధికారులు ఐసక్, ఆనంద్‌కుమార్, జానకమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

చిన్నమండెం, నవంబర్ 25(ప్రభాతవార్త):
జెండర్ బేస్డ్ వైలెన్స్ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయి అవగాహన మరియు ప్రచార ఉద్యమంలో భాగంగా చిన్నమండెం మండలంలోని స్వయం సహాయక సంఘాలు కస్తూరిబా స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు, లింగవివక్ష, ఇతర సామాజిక సమస్యలపై అవగాహన, మహిళా విద్య, బాలవివాహాల నిరోధించడం, మహిళా ఆరోగ్యం పోషణ కార్యక్రమాల గురించి మహిళలకు వివరించడం జరిగింది. ర్యాలీలో వివిధ స్లోగన్స్ నినాదాలు చేస్తూ జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌రెడ్డి, పోలీసులు, మండల ఏపీఎం, సీసీలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధితో మతిచెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



కేవి.పల్లె, నవంబరు 25 ప్రభాతవార్తః మండలంలోని వగళ్ల గ్రామ పంచాయతీ బుర్రావాండ్లపల్లెకు చెందిన నాగమల్లయ్య భార్య లక్ష్మీదేవి కిడ్నీ సమస్య కారణంగా శనివారం మతిచెందింది. ఈసందర్భంగా గ్రామ సర్పంచి రెడ్డికాంతమ్మ, రామకొండారెడ్డి మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్యలు వైఎస్సార్ భీమా పథకం కింద అంత్య క్రియలకు రూ.10వేలు నామినికి ఆర్థిక సాయం అందజేశారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ గురించి ప్రజలకు వివరించాలి

జమ్మలమడుగు, నవంబరు 25, ప్రభాతవార్త:
మైలవరం మండలం వేపరాల గ్రామం రాములదేవాలయం వద్ద క్లస్టర్ యూనిట్ బూతు ఇన్‌ఛార్జిలు ఐటీడీపీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని తద్వారా కలిగే అభివృద్ధి, ప్రయోజనాలను వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించడం ముఖ్యమని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి



జమ్మలమడుగు, నవంబరు 25, ప్రభాతవార్త: రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని బాలాజీ హైస్కూలు డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలాజీ హైస్కూలులో ముందస్తు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలోని సభ్యులు చర్చించి ఎన్నో సవరణల అనంతరం నవంబరు 26న రాజ్యాంగం ఆమోదించారన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం దిక్సూచీ లాంటిదన్నారు. అనంతరం ప్రతి నెల 4వ శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించి పిల్లలకు మోరల్ వాల్యూస్, గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రసాద్‌రెడ్డి, ఖాసీం, సత్యానందం, మహబూబ్‌బాషా, హృషికేశవ ఆచారి, భరత్, ప్రసాద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లె ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 25, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని ఉప్పరపల్లె ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం శ్రీవిశాలాక్షి మాత సమేత ముక్తేశ్వర స్వామి వారికి మరియు పంచలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశి వార రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 6.30 గంటల నుంచి సోమవారం ఉదయం 6.30 గంటల వరకు అఖండ శివనామ భజన నిర్వహించడం జరుగుతుందని భక్తాదులు తప్పక పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బాలుడు అదృశ్యం..

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 25, ప్రభాతవార్త: నంగనూరుపల్లి గ్రామానికి చెందిన నరసింహ అనే బాలుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. బాలుడు పోట్లదుర్తి బాలుర హాస్టల్లో చదువుతూ శుక్రవారం ఉదయం స్కూలుకు వెళ్లి తిరిగి రాలేదని ఆచూకి తెలిసిన వారు కింది 6300659857 నంబరుకు సమాచారం ఇవ్వాలని బాలుడి బంధువులు కోరుతున్నారు.

## యువత నడుం బిగించి.. గుంతను పూడ్చారు

కొండాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త ః కొండాపురం మండల కేంద్రంలోని సీఎంఆర్ కాలనీ, సీఎస్పై చర్చి యువత నడుం బిగించి ఇబ్బందులకు గురిచేస్తున్న రహదారిలోని గుంతలను పూడే ందుకు సిద్దం అయ్యారు. మండల కేంద్రంలోని సీఎంఆర్ కాలనీలో ఉన్న ప్రధాన రహదారి మురికి కూపంగా మారడంతో దోమలు పెరిగి రోగాలు విజృంభిస్తున్నాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. యువత గుంతలను పూడ్చేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో గుంతలను పూడ్చి రోడ్లపైకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. యువత శ్రమదానాన్ని గుర్తించిన ప్రజలు వారిని అభినందించారు.

## మాకు న్యాయం చేయండి-ప్రాణరక్షణ కల్పించండి

**- బాధితులు తమ్మిశెట్టి రేవతి, వెంకట సుబ్బమ్మ, లక్ష్మీపార్వతి**



కడప వైద్యవిభాగం, నవంబరు 25, ప్రభాతవార్త: కడప నగరం తిలక్‌నగర్‌లో నివాసముంటున్న తమ్మిశెట్టి రేవతి, తమ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ, లక్ష్మీపార్వతీలు తమకు న్యాయం చేయాలని, ప్రాణరక్షణ కల్పించాలని కోరారు. శనివారం వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తన చిన్న మామ తమ్మిశెట్టి సుబ్బరాయుడు తమపై దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నాడని తమను చంపడానికి ప్రయత్నిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు. రిమ్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తమకు న్యాయం జరగలేదన్నారు. తమ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ నా మరిది తమ్మిశెట్టి సుబ్బరాయుడు తమపై అత్యాచారానికి పాల్పడ్డాడని, వదినని చూడకుండా దుర్మార్గంగా ప్రవర్తించాడని తన బిడ్డలైన లక్ష్మీపార్వతి, ఇంద్రజలపై అఘాయిత్యానికి పాల్పడి చిత్రహింసలకు గురి చేస్తున్నారని డబ్బుతో కొన్న ఇంటిలో తనను ఉండనివ్వకుండా వెల్లగొట్టాలని చూస్తున్నాడని మా డబ్బు అంతా కాజేసి చంపుతామని బెదిరిస్తున్నాడని అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్మీపార్వతి మాట్లాడుతూ తన చిన్నాయన సుబ్బరాయుడు తనకు స్థలం తీయిస్తానని 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని వాపోయారు. తన కూతురు వరుసను కూడా చూడకుండా తనపై వేధింపులకు పాల్పడ్డాడని తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం



కడప వైద్యవిభాగం, నవంబరు 25, ప్రభాతవార్త: నగరంలోని 10వ డివిజన్ ముత్తరాసుపల్లెలో కొన్ని నెలల నుంచి డ్రైనేజీ సమస్య ఉండగా ఈ విషయాన్ని కాలనీ వాసులు ఫిర్యాదు చేయగా స్పందించిన కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ మరియు 10వ డివిజన్ మాజీ ఇన్‌ఛార్జి మేకల విజయలక్ష్మీలు కడప మున్సిపల్ కార్పొరేషన్ వారిని పిలిపించి దగ్గరుండి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఇందుకు కాలనీ వాసులు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

## కడప అభివృద్ధికి నిధులా.. లేక అంజాద్‌బాషాకా..

**- ఈ నాలుగేళ్ల పాలనలో సంపాదించిన ఆస్తులు తేల్చి చెప్పలి..**

**- కడప టీడీపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి**



కడప వైద్యవిభాగం, నవంబరు 25, ప్రభాతవార్త: ఈ మధ్య వైసీపీ వారు కొత్త యాత్ర మొదలుపుట్టారు. సాధికారిక బస్సు యాత్ర పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కడప టీడీపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాను కడప ప్రజలు నగరానికి రూ.2150 కోట్లు మంజూరయ్యాయన్నారు. నిజంగా కడప నగర అభివృద్ధికి నిధులా లేక అంజాద్‌బాషాకా. ఈ నాలుగేళ్లలో సంపాదించిన ఆస్తులు తేల్చి చెప్పాలన్నారు. ఆయన తమ్ముడు అహ్మద్ డబ్బులు పంచడం పేపర్లలో వచ్చినా ఆయనకు సిగ్గు లేదన్నారు. వైసీపీ కార్యక్రమాలకు జనాలు రావడం మానేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అంజాద్‌బాషాకు ఓటమి రుచి చూపిస్తామన్నారు.

## చంద్రబాబు అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే చంద్రబాబు

**- కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి**



కడప వైద్యవిభాగం, నవంబరు 25, ప్రభాతవార్త: తెదేపా ప్రభుత్వంలోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు. 10 ఏళ్లుగా ఎమ్మెల్యే అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కడప ఎమ్మెల్యే ఎవరో తెలియదు అంటున్నారు ప్రజలని కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి తెలిపారు. శనివారం ఆమె 3వ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వికాస్ మరి, రామకృష్ణ, శ్రీను, సుబ్బయ్య, భాస్కర్, రమణారెడ్డి, శివారెడ్డి, సుబ్బరాయుడు, ప్రసాద్, అబుజుర్, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జావారిపల్లెలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 25 ప్రభాతవార్త
రైల్వేకోడూరు మండలంలోని బొజ్జావారిపల్లెలో ఎంపిడిఓ జాషువా, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేపెట్టిన పలు సంక్షేమ పథకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆరోగ్యం, స్వచ్ఛసంకల్ప తదితర వాటిపై ప్రజల్లో ప్రత్యేక అవగాహనను నిర్వహించారు. ప్రధానమంత్రి చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారని, అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బయ్య, ఉపసర్పంచ్ మావిళ్ల సుబ్రమణ్యం, ఇఒపిఆర్‌డి నాగార్జున తదితరులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 8న రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- రాయచోటి ప్రాజెక్టు కార్యదర్శి డి.భాగ్యలక్ష్మీ**

చిన్నమండెం, నవంబర్ 25(ప్రభాతవార్త):
అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) అనుబంధం డిసెంబర్ 8న రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈ సమ్మెను జయప్రదం చేయాలని చిన్నమండెం మండలంలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్లకు రాయచోటి ప్రాజెక్టు కార్యదర్శి డి.భాగ్యలక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్నారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు కూరగాయలు గ్యాస్ బిల్లులు చెల్లించాలన్నారు. రాయచోటి ప్రాజెక్టు పెండింగ్ శాలరీ వెంటనే వర్కర్ల అకౌంట్‌లో వేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సమస్యలు పరిస్కారానికి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో రమణమ్మ, ఉమా, మేరీ, రెడ్డమ్మ, అంజలి, జలజ, శైలజ, పీరమ్మ, వర్కర్లు పాల్గొన్నారు.



## జెండర్ బేస్డ్ వైలెన్సు అవగాహన ర్యాలీ కార్యక్రమం

కేవి.పల్లె, నవంబరు 25ప్రభాతవార్తః
జెండర్ బేస్డ్ వైలెన్సు కార్యక్రమంలో భాగంగా ప్రచార ఉద్యమంలో భాగంగా మండలంలోని మహిళా సంఘాలతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, స్వయం సంఘాల సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఎం చంద్రకళ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు , ఇతర సామాజిక సమస్యలపై అవగాహన, మహిళ విద్య బాల్య వివాహాల నిరోధించడం మహిళా ఆరోగ్యం పోషణ కార్యక్రమాల గురించి మహిళలకు వివరించారు. ర్యాలీలో వివిధ రకాల నినాదాలు చేస్తూ జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం చంద్రకళ, ఉప తహశీల్దారు , సీసీలు, సంఘమిత్రలు, మ హిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు



# చంద్రబాబు వల్లే రాష్ట్రం దారిలోకి వస్తుంది



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త : జగన్ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అదోగతి పాలు చేశారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువనాయకులు నంద్యాల కొండారెడ్డి విమర్శించారు. శనివారం వారి ఆధ్వర్యంలో 20వ రోజు శనివారం గాంధీ రోడ్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన ముందస్తు మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రస్తుత పరిస్థితి నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే గాడిలో పెట్టగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని

# రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

## అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి




పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః స్థానిక సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ భారతరాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ శుభ సందర్భంగా కాన్స్టిట్యూషన్ డే 26వ తేదీన రాజ్యాంగం యొక్క దినంగా ప్రతి ఒక్కరు ప్రతి పౌరుడు జరుపుకోవాలని రాజ్యాంగం లేనిదే భారత ప్రజల మనుగడ లేదని, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యవాదం, ప్రతి మానవునికి కొన్ని నియమాలు నిబంధనలు ఉంటాయని అవిప్రతి ఒక్కరు పాటించాని, భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగంగా అవతరించిందని ముఖ్య నాయకులలో డాక్టర్ బీఆర్ అంబేదనకర్, మహాత్మాగాంధీ , ఇతర నాయకులు రాజ్యాంగం రచించారు. ఈరాజ్యాంగాన్ని మనం ఇప్పుడు అవలంబిస్తున్నామని వాటి ద్వారా ప్రతి ఒక్కరికి అందుబాటులో న్యాయం చేపడుతుందని అలాగే తెలుసుకున్నప్పుడే ఇతరులకు న్యాయ సలహాలు పాటించాలని తెలియజేశారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము, కాబట్టి సరైన నాయకులను ప్రజలచేత ప్రజలకోసం, ప్రజల కొరకు సరైన నాయకులను మనం ఎన్నుకోబడాలని అది ఒక ఓటు తోనే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు బాగా చదివి గొప్ప నాయకులుగా ఎదగాలని, మన భారత దేశాన్ని గర్వించే విధంగా ఉండాలని తెలియజేశారు. 26వ తేదీ వరకట్నం వ్యతిరేక దినోత్సవం కూడా జరుపుకుంటారు. వరకట్నం కొంతవరకు నిషేదించవచ్చని తెలియజేశారు. తల్లిదండ్రులపైన ఆధారపడి జీవించడం మంచిది కాదన్నారు. ఈకార్యక్రమంలో సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికేట్లు , బహుమతులు అందజేశారు.

## 30వ తేదీన వాహనాల వేలం పాట

పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః స్తానిక ఎస్ఈబీ స్టేషన్ నందు వివిధ కేసులలో పట్టుబడిన మూడు ద్విచక్రవాహనాలను వేలం వేయదలిచాము కావున ఆసక్తిగల వారు వివరాల కోసం ఎస్ఈబీ స్టేషన్ నందు సంప్రదించాలని సీఐ గురుప్రసాద్ తెలిపారు.

## వెల్లాలసంజీవరాయస్వామిని దర్శించుకున్న వెంకటక్రిష్ణారెడ్డి

రాజుపాళెం,నవంబరు25,ప్రభాతవార్త . మండలపరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీవరాయస్వామిని శనివారం రాష్ట్ర ఇన్‌ల్యాండ వాటర్‌వేప్స్ ఆథారిటి హుఖ్యకార్యదర్శి యస్,వెంకటక్రిష్ణారెడ్డి దంపతులు,మరియు కుమారుడు దంపతులు దర్శించుకొన్నారు.ఈసందర్భంగా ఆయనకు ఆలయ సాంప్రదాయ పద్దతిలో పూర్ణకుంభంతో వేదపండితులు స్వాగతం పలికారు.వారు స్వామివారిని దర్శించుకొనుటకు విజయవాడు నుండి వచ్చినట్లు తెలిపారు.పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ చరిత్రను వారికి వివరించారు.

## అయ్యప్పభక్తులకు అన్నదానం చేసిన మున్సిపల్ ఛైర్మన్



పులివెందుల రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త : పులివెందులలోని మిట్టమల్లేశ్వరస్వామి దేవస్థానం వద్ద శనివారం అయ్యప్ప భక్తులకు పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ అన్నదానం చేశారు. కఠోర నియమాలతో దీక్ష చేపట్టిన అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం ఛైర్మన్ వరప్రసాద్‌ను పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఈశ్వరయ్య, వైఎస్ఆర్‌సీపీ నాయకులు యేర్వ వెంకట సుబ్బయ్య, రసూల్, కోడిరమణ, పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, డేనియల్‌బాబు, దాసరి చంద్రమౌళి, వేణుయాదవ్, నాగరాజు, ప్రశాంత్, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రోగులకు పోషకాహారం పంపిణీ



వేంపల్లె, నవంబర్ 25, ప్రభాతవార్త : వేంపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయ రోగులకు పవర్‌గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వేంపల్లె టిబి యూనిట్ డాక్టర్ నిజాముద్దీన్, వేంపల్లె ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య చేతుల మీదుగా పోషకాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధిని తొందరగా గుర్తించి టిబి మందులతో పాటు సరైన పోషకాహారం కూడా తీసుకోవాలని సూచించారు. 2025 నాటికి టిబిని నిర్మూలించడమే ప్రధాని మోదీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్లు కుమార్, లక్ష్మితేజ, ల్యాబ్ టెక్నీషియన్లు విజయ్‌దాస్, శశికళ, రాములునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మతు పనులు నాణ్యతగా ఉండాలి



వేంపల్లె, నవంబర్ 25, ప్రభాతవార్త : అంగన్వాడీ భవనాల మరమ్మతు పనులు నాణ్యతగా ఉండాలని సీడీపీవో సునీత సూచించారు. శనివారం వేంపల్లె ఎంపీడీవో కార్యాల యంలో మన అంగన్వాడీ నాడు-నేడు పథకం ఫేస్2 కింద ఎంపికైన ఆయా అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాలల హెచ్‌ఎంలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్తు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించే విధంగా గోడలపై పెయింటింగ్, తదితర సదుపాయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించారు. మండల వ్యాప్తంగా దాదాపు 14అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఒక్కొక్కదానికి రూ.5లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. భవనాల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి 7మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటిని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అలాగే బ్యాంకు నందు ఖాతాలు తెరవాలని తెలిపారు. పనులకు సంబంధించిన రిజిష్టరు, నగదు, ఖాతా చెక్‌బుక్కులను కలిగి పారదర్శకంగా పనులు చేయించాలన్నారు.కార్యక్రమంలో ఏఈ లోకేష్, హెచ్‌ఎం మరియమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### జెండర్ బేస్డ్ వైలెన్సు కార్యక్రమంలో

# జాతీయ స్థాయి అవగాహన

పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః జెండర్ బేస్డ్ వైలెన్సు కార్యక్రమంలో జాతీయస్థాయి అవగాహన , ప్రచార ఉద్యమంలో భాగంగా పీలేరు మండలంలోని మహిళా సంఘాలతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ , స్వయం సహాయక సంఘాల సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు, లింగవివక్ష, ఇతర సామాజిక సమస్యలపై అవగాహన , మహిళా విద్య, బాల్య వివాహాల నిరోధించడం, మహిళా ఆరోగ్యం, పోషణ కార్యక్రమాలు గురించి మహిళలకు వివరించారు.
ర్యాలీలో వివిధ నినాదాలు చేస్తూ జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏపీఎంతో పాటు, సీసీలు, సంఘమిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనారిటీల ద్రోహి చంద్రబాబు

## రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్



పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః
తెదేపా అధినేత నారా చంద్రబాబునాయులు ముస్లీం మైనారిటీల ద్రోహిఅని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్, పీలేరు నియోజకవర్గ వైసీపీ మైనారిటీ విభాగం కార్యదర్శి బబ్లూ
అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ పాలనలో నాలుగున్నర ఏళ్ల పాటు మైనారిటీ మంత్రి లేకుండా మైనారిటీ సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. అంతేకాకుండా గతంలో తెదేపా నిర్వహించిన నారా హమారా సభలో మైనారిటీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని అడిగిన పాపానికి ముస్లీం మైనారిటీలపై రాజ ద్రోహం కేసులు పెట్టి తీవ్రవాదుల వలె వేధింపులకు గురిచేశారని పలు ప్రాంతాల్లో మసీదులను కూల్చివేశారని గుర్తుచేశారు. .పీలేరు నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లీం సోదరులందరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటారని పెద్దిరెడ్డి, చింతల కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈసమావేశంలో నాయకులు ఉమ్మర్‌సాహెబ్, సయ్యద్‌బాషా, అబ్దుల్, జి,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః పీలేరు ఏడవ వార్తకు ఏడో ఫోటో సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, మైనారిటీ నాయకులు(7)

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామాపురం, నవంబరు 25, ప్రభాతవార్త: మండలంలోని రాచపల్లి పంచాయతీ పరిధిలోని ఎంపీయూపీ పాఠశాల వద్ద ఈనెల 19వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో స్కూటరిస్టు వెంకటరామిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు కడప సన్‌రైజ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిఏపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండారెడ్డి తెలిపారు.

# వైభవోపేతంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



కడప కార్పొరేషన్, నవంబరు 25, ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి మండల దీక్షను స్వీకరించి నియమ నిష్టలతో పూజలు నిర్వహిస్తూ అయ్యప్పస్వామి సేవలో తరిస్తున్న కడప నగరంలోని చిన్నమాచుపల్లె అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 17వ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి, ఫైర్ డిపార్ట్‌మెంట్ విశ్రాంతి ఉద్యోగి వెంకటరమణ, ఆర్టీసీ ఉద్యోగి సుబ్బారావులు మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. వీరాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్పస్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పూజల అనంతరం అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవం జరిగింది. 108 మంది కన్యస్వాములు కలశాలతో మాతృమూర్తులు ప్రమదలదీపాల వెలుగులో మంగళ వాయిద్యాలు చెక్క భజనల నడుమ రథంపైన ఆసీనుడైన అయ్యప్ప స్వామి ఊరేగింపు వైభవోపేతంగా నిర్వహించామన్నారు. ఈ గ్రామోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని వీక్షించి తరించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## కేంద్ర మంత్రికి వినతి అందించిన బేడ బుడగ జంగం నేత అంజి



కడప కార్పొరేషన్, నవంబరు 25, ప్రభాతవార్త: బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో కడప పర్యటనకు వచ్చిన కేంద్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి నారాయణస్వామిని కడప కలెక్టర్ సమక్షంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ సీఎం జగన్ ఆధ్వర్యంలో బబేడా బఉడగ జంగం వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఏపీ రాష్ట్రం క్యాబినెట్‌లో సెప్టెంబరు 25వ తేదీ ఆమోదం తెలిపిందని ఈ విషయాన్ని తీసుకెళ్లి చర్చించి మాకు న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర మంత్రిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రాముడు, వెంకటేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించండి జీవి.రాకేష్‌రెడ్డి

పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః స్థానిక శివాలయం వీధి, పాతబస్టాండు, బలిజవీధిలలో శనివారం



ఆత్మీయపలకరింపు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాథరెడ్డి తనయుడు యువ పారిశ్రామిక వేత్త జీవి. రాకేష్‌రెడ్డి ఇంటింటికి వెల్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని మళ్లీ రాష్ట్రానికి 2024 ఎన్నికల్లో జగనన్న మరోసారి ముఖ్యమంత్రి
చేస్తే రాష్టం అన్ని రంగాల్లో అభివద్ది చెందుతుందని సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, సర్పంచి జీనత్‌షఫీ, ఎన్‌వి. చలపతి, హుమయూన్, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన ఎస్‌టీయూ నాయకునిపై చేసిన అసత్య ఆరోపణలు తగవు

## - ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పిల్లి రామకృష్ణ

రాజంపేట, నవంబరు 25, ప్రభాతవార్త: నీతికి, నిజాయితీకి నిబద్ధత కలిగిన ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణరెడ్డిపై బంజారా కుల సంఘం నాయకుడు విశ్వనాథనాయక్ మనస్సాక్షి యూట్యూబ్ ఛానల్‌లో చేసిన అసత్య ఆరోపణలపై శనివారం జిల్లా రాష్ట్ర ఎస్‌టీయూ నాయకులు తీవ్రస్థాయిలో ఖండించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి రామకృష్ణ, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఎస్టీయూ సంఘం నాయకులు మధు, శివారెడ్డి, సుబ్రమణ్యం రాజు, బాలసుబ్రమణ్యం, యానాదయ్యలు రాజంపేట ప్రభాతవార్తకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన చేసిన అసత్య ఆరోపణలు తీవ్రస్థాయిలో ఎస్‌టీయూ సంఘానికి రాష్ట్రంలో పనిచేసే ఉపాధ్యాయులకు బాధను కలిగించి ఉపాధ్యాయుల పరువు వీధిన పడేటట్లు చేశారన్నారు. ఆయన ఏదైనా సభ్య సమాజంలో రాజకీయంగా అగ్రవర్ణకుల అండదండలతో కానీ ఏదైనా చేస్తున్నట్లయితే ఈ ఆరోపణలు చేయించిన మండల విద్యాశాఖాధికారిణిపై స్థాయి అధికారులకు తెలియజేయాలి. కానీ అలా కాకుండా కుల సంఘాలను ప్రేరేపించి వారితో నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ సంఘంలో పేరు ప్రతిష్టలుగా పని చేసే రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణరెడ్డిపై పరువు ప్రతిష్టలకు భంగం కలిగే నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. ఈ ఆరోపణలు చేసిన కుల సంఘం నాయకుడు విశ్వనాథ నాయక్ బాధ్యతగా కులాలకు అతీతంగా పని చేయాల్సిన మండల విద్యాశాఖాధికారిణి కుల సంఘం నాయకులను ప్రేరేపించి చేయించిన అసత్య ఆరోపణలపై తక్షణం క్షమాపణలు చెప్పకపోతే ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా సంఘాలు వీరిచే తగిన మూల్యం చెల్లించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంఘ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.

## మహిళా కేంద్ర కారాగారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, నవంబరు 25, ప్రభాతవార్త: కడప నగరంలో ఉన్న మహిళా కేంద్ర కారాగారాన్ని శనివారం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్‌కుమార్ సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థను గురించి వివరించారు. పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, విధి విధానాలు తెలిపారు. ఆరోగ్య విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారికి తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ గురించి వివరించడం జరిగింది. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది, మహిళా ఖైదీలు పాల్గొన్నారు.

## యూపీఎస్సీలో ఆల్ ఇండియా 31వ ర్యాంకు సాధించిన అనిల్‌కుమార్‌రెడ్డి

రామాపురం, నవంబరు 25, ప్రభాతవార్త: ఇటీవల వెలువడిన యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్‌లో వచ్చిన ఫలితాల్లో వేమన అనిల్‌కుమార్‌రెడ్డి ఆలిండియా 31వ ర్యాంకు సాధించారు. మండలంలోని చిట్లూరు గ్రామం రాఘవంరెడ్డిగారిపల్లెకు చెందిన అయోధ్యపురం వెంకట రామిరెడ్డి మనవడు మేరువ అనిల్‌కుమార్‌రెడ్డి వరంగల్ ఎన్‌ఐటీ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజినీర్ పూర్తి చేశారు. ఐఎస్‌సీ బెంగళూరు కళాశాలలో ఎంటెక్ పూర్తి చేశారు. అనంతరం యూపీఎస్సీ నిర్వహించిన ఈఎస్ఈ 2023 పరీక్షలో ఆల్‌ఇండియా 31వ ర్యాంకు సాధించాడు. తండ్రి ఎంఎస్.వెంకటరెడ్డి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, తల్లి నిర్మల హౌస్‌వైజ్. అన్న సునీల్ కుమార్‌రెడ్డి సివిల్స్‌లో ర్యాంకు సాధించి అన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ కమిషనర్‌గా బెంగళూరులో పని చేస్తున్నారు. ఆలిండియా 31వ ర్యాంక్ సాధించడం పట్ల మండల ప్రజలు, గ్రామస్థులు అనిల్‌కుమార్‌రెడ్డిని అభినందించారు.

# మల్లయ్యకొండలో రెండు తోకల గోమాత

తంబళ్లపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ దేవాదాయశాఖకు చెందిన ఓ గోమాతకు రెండు తోకలు కానవచ్చాయి. మల్లయ్య కొండ మహా శివునికి భక్తులు గోమాతలు విరాళంగా అందజేయడం ఆనవాయితీ. ఆ గోమాతలలలో ఓ గోమాతకు రెండు తోకలు ఉండడం గమనించిన భక్తులు ఆశ్చర్యపోయి ఆ గోమాతకు పూజలు నిర్వహించారు.

## ఉపాధి పనులపై మహిళా కూలీల ఉత్సాహం

తంబళ్లపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ పనులు చేయడానికి మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహం చూపుతున్నట్లు ఉపాధి హామీ ఇంజినీర్ రామన్న తెలిపారు. శనివారం ఆయన ఏపీడీ మధుబాబు, ఏపీవో అంజనప్ప ఆదేశాల మేరకు మండలంలోని కన్నెమడుగు పంచాయతీలలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ మండలంలో కరవు దృష్ట్యా వంద రోజుల పని దినాలకు మరో 50 రోజులు అదనంగా ప్రభుత్వం కల్పించిందని ఈ పనులు రైతులు, పశువులు, గొర్రెల కాపరులకు ఉపయోగకరంగా ఉండే పనులను చేపట్టాలన్నారు.

# వేంపల్లె దివ్యాంగులకు ఉపకరాలు



వేంపల్లె, నవంబర్ 25, ప్రభాతవార్త : కడపలో శనివారం వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి నారాయణస్వామి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి,డిప్యూటిసీఎం అంజాద్ బాషా, కలెక్టరు విజయరామరాజు, తదిత రుల చేతుల మీదుగా నిర్వహించారు. వేంపల్లె ఒడలానికి సంబంధించి ఇద్దరికి వినికిడి యంత్రాలు, జీవన అనే చూపుకోల్పోయిన చిన్నారికి వాకింగ్ స్టిక్, మొబైల్‌ను ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, అలింకో సంస్థ డైరెక్టరు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు. ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ మాట్లాడుతూ వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 29న పులివెందుల నియోజకవర్గంలో ఉపకరణాల పంపిణీ ఉంటుందని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి తెలిపారు.

# మండలానికి వెలిగల్లు నీరు

రామాపురం, నవంబరు 25, ప్రభాతవార్త: రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎట్టకేలకు రామాపురం మండలానికి వెలిగల్లు నీరు తీసుకువచ్చారు. ఇందులో భాగంగా వెలిగల్లు నీరు రామపురం మండలానికి చేరుతుందా లేదా అన్న సందేహాలకు తెరదించారు. వెలిగల్లు నుంచి కాలువల ద్వారా మండలంలో చిట్లూరు గ్రామం ఏకిలపల్లె హసనాపురం గ్రామ పంచాయతీలోని చిన్న ఎర్రకుంట, పప్పిరెడ్డికుంట, ఇతర చెరువులకు వెలిగల్లు నీళ్లను విడుదల చేశారు. కాలువల ద్వారా వచ్చే నీటిని శనివారం ఆ గ్రామం మాజీ సర్పంచ్ క్లాస్-1 కాంట్రాక్టర్ పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, పప్పిరెడ్డి రవీంద్రారెడ్డి, హజీం, గ్రామస్థులు నీటిని పరిశీలించి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## జేసీ ఆదేశాల మేరకు క్రీడా మైదానం స్థల పరిశీలన



బి.కొత్తకోట, నవంబరు 25, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీకి చెందిన యువకులు శుక్రవారం అన్నమయ్య జిల్లా జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్‌కు క్రీడా మైదానం లేదని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. జేసీ వెంటనే స్పందించి యువకులకు క్రీడా మైదానానికి ప్రభుత్వ స్థలం ఎంపిక చేయాలని స్థానిక తహసీల్దారు రఫీక్ అహ్మద్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు తహసీల్దారు శనివారం క్రీడా మైదానం కోసం బెంగళూరు రోడ్డు సమీపంలో మోడల్ స్కూల్ హాస్టల్‌కు వెనక భాగాన గల ప్రభుత్వ భూమిని పరిశీలించి క్రీడలకు ఈ ప్రభుత్వం స్థలం అనువుగా ఉంటుందని ఈ మైదానాన్ని యువకులు, విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో క్రీడా మైదానం సమస్య పరిష్కారం కావడంతో బి.కొత్తకోటకు చెందిన యువకులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ మరియు తహసీల్దారు రఫీక్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు సాయిబాబా గుడిలో జ్వాలా తోరణం

బి.కొత్తకోట, నవంబరు 25, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట నగర పంచాయతీలోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపారాధనతో పాటు జ్వాలా తోరణం కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు వైభవంగా నిర్వహణ తదుపరి సాయిబాబా కార్తీనలు, స్తోత్రాలు గానం తదితర పూజా కార్యక్రమాలతో పాటు జ్వాలా తోరణం కార్యక్రమానికి సాయిబాబా భకక్తులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై స్వామి వారి కృప పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## జలాశయాలను వవిస్మరించిన జగన్ ప్రభుత్వం

### - 29న బీజేపీ ప్రాజెక్టుల పోరుబాట

కడప కార్పొరేషన్, నవంబరు 25, ప్రభాతవార్త: కడప జిల్లాలోని జలాశయాలలో నీరు నిల్వ ఉన్నప్పటికీ పంట పొలాలకు సాగునీరు జగన్ ప్రభుత్వం అందించలేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాల కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే జయరాములు విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వారాయసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. అందుకే ఈనెల 29న బీజేపీ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల పోరుబాట కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. సర్వారాయసాగర్ ప్రాజెక్టును సందర్శిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్, ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డిలు ప్రాజెక్టుల పోరుబాట కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి,శ్రీరాములులక్ష్మణరావు, చంద్రమోహన్‌రెడ్డి, హరినారాయణ, ఉట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అనుకున్న లక్ష్యం సాధించాలి

### - జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు

రాయచోటి, నవంబరు 25, ప్రభాతవార్త: ఇంజినీరింగ్ విద్యార్థులు అనుకున్న లక్ష్యం సాధించి తల్లిదండ్రులకు మరియు స్వశక్తితో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే అభ్యుదయ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కృష్ణారావు హాజరై ప్రసంగించారు. విద్యార్థినీ విద్యార్థులు చక్కటి ప్రణాళికను సిద్ధం చేసుకొని ఇంజినీరింగ్ మరియు మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించాలని తద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. కార్యక్రమానికి హాజరైన వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మరియు దేశ సంపద యువత అని కావునా విద్యార్థినీ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర పీఆర్టీయూశాఖ విభాగానికి చెందిన శ్రీనివాసరాజు, శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంలో గత 23 సంవత్సరాల నుంచి యూనివర్శిటీ పరిధిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం జరిగిందని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ఘనతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం నుంచి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలు పార్వతి, ప్రియ మరియు హర్షితలు అభినందించి ల్యాప్‌టాప్, కంప్యూటర్లను బహూకరించారు. కళాశాల ప్రినిసపల్ డా.విబాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పెండ్లిమర్రి, నవంబరు 25, ప్రభాతవార్త: వివిధ ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకురాలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో రమాదేవి తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## భూ హక్కుల చట్టం వల్ల న్యాయవాదులకు కడుపుకోత

కడప లీగల్, నవంబరు 25, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన కొత్త భూ హక్కుల చట్టం వల్ల న్యాయవాదులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోందని కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీవీ రాఘవరెడ్డి అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో గల న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలో శనివారం కడప, అన్నమయ్య జిల్లాలలో ఉన్న అన్ని కోర్టుల అధ్యక్ష, కార్యదర్శులతో భూ హక్కు చట్టంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయవాద సంఘం ప్రతినిధులు భూ హక్కు చట్టంపై సలహాలు, సూచనలు తెలపాలని కోరారు. ప్రజలకు వ్యతిరేకమైన భూ హక్కుల చట్టం పట్ల ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం పలు అంశాలు చర్చించి తీర్మానిస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొని వారి అభిప్రాయాలను భూ హక్కు చట్టం అమలైతే ఎదుర్కొనాల్సిన సమస్యలను వ్యక్తం చేశారు. డిసెంబరు 4, 8న న్యాయవాదుల ర్యాలీలుప్రజలకు వ్యతిరేకమైన భూ హక్కుల చట్టం రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కడప, అన్నమయ్య జిల్లాలలోని అన్ని న్యాయవాద సంఘాలు శనివారం కడపలో ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశంలో డిమాండ్ చేశారు. ప్రజలకు ఈ చట్టం ద్వారా పెద్ద పెద్ద సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొనాలల్సి వస్తోందని ఈ విషయాన్ని ప్రభుత్వం పున:సమీక్షించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ భూ హక్కు చట్టంపై న్యాయవాదులు, న్యాయవాద సంఘం ప్రతినిధులు డిసెంబరు 4వ తేదీన కడప, అన్నమయ్య జిల్లాలో ఉన్న న్యాయవాదులు ఆయా న్యాయస్థానాల్లో 8వ తేదీన అన్ని న్యాయవాద సంఘాలు కలిసి జిల్లా కేంద్రమైన కడపలో ర్యాలీ నిర్వహించేందుకు తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బార్ సంఘాలు, న్యాయవాద సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కడప న్యాయవాద సంఘం అధ్యక్షులు జీవీ రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు పి.బాలసుబ్రమణ్యం, కార్యదర్శి వై.టి.జె.కెనడిలు పాల్గొన్నారు.

## సృజనకు సాన.. వైజ్ఞానిక ప్రదర్శన



రాయచోటి రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త: విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని డీఈవో శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. శనివారం సాయంత్రం రాయచోటిలోని ఇంటర్నేషనల్ మెరిట్ స్కూలు నందు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్నంగా ప్రదర్శించిన సైన్స్ నమూనాలు విద్యార్థుల వినూత్న ఆలోచనలకు అద్దం పడుతున్నాయన్నారు. విద్యార్థులందరూ చిన్ననాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్య అతిథి వైఎస్ఆర్ జిల్లా డీఈవో రాఘవరెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలన్నా, మానవ మనుగడకు సైన్స్ ఎంతగానో దోహదపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు నాయకులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కలాం విజన్ డైరెక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొనేందుకు ఈ ప్రాజెక్టుల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో 425 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. అత్యుత్తమైన 30 ప్రాజెక్టులను న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌టీయూ క్రమశిక్షణ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మడితాటి నరసింహారెడ్డి, డైట్ లెక్చరర్ శ్రీదేవి, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి, ఇంటర్నేషనల్ హైస్కూలు హెడ్ మాస్టర్ ఇలియారెడ్డి, వివిధ సంఘాల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం తోనే ఆత్మసంతృప్తి కలుగుతుంది



ప్రొద్దుటూరు నవంబర్ 25 ప్రభాతవార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపమని పేద ప్రజలకు చేస్తున్న అన్నదానం తోనే తనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ అన్నారు. ప్రతివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం పుణ్య కార్యమని తెలిపారు. అందుకే ప్రతి శనివారం మరియు ప్రతి పౌర్ణమి రోజున సుమారు 800 మందికి అన్న దానం చేస్తున్నట్లు తెలిపారు భవిష్యత్తులో తన శక్తి ఉన్నంత మేరకు అన్నదానం కొనసాగిస్తానని పేర్కొన్నారు ప్రొద్దుటూరు పట్టణంలోని పాదచారులు ప్రయాణికులు నిరాశ్రయులు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేసి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు అన్నదాత చల్లా రాజగోపాల్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగవంతుడు శక్తిని అందించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ యేసునాథరెడ్డి నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు రామచంద్ర రాజు ఈశ్వర్ రెడ్డి ప్రసాద్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం పాలసీ కేసులో... వాసుదేవరెడ్డి ఫిర్యాదు

### నిజమైతే ఐఎఎస్ అధికారి అజయ్‌కల్లంరెడ్డిపై కేసు ఎపి సిఐడికి జగన్‌రాజు డిమాండ్




రాజంపేట అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో భాగంగా ప్రివిలైజడ్ ఫీజు రద్దు వల్ల 1299 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టమైతే నాటి ఐఎఎస్ అధికారి జిఒ జారీ చేసిన అజయ్‌కల్లంరెడ్డిపై ఎపి సిఐడి కేసు నమోదు చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు డిమాండ్ చేశారు. ఎపి సిఐడికి వాసుదేవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు నిజమైతే అజయ్ కల్లంపై కేసు ఎందుకు నమోదు చేయరని ప్రశ్నించారు. శనివారం ఆర్ఎస్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిఒ జారీ చేసిన అజయ్‌కల్లంను ఎపి సిఐడి ఎందుకు బాధ్యునిగా చూడదని ప్రశ్నించారు. సిఐడి అజయ్‌కల్లం మీద కేసు నమోదు చేయలేదంటే వాసుదేవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తప్పుడు అవుతుందన్నారు. అప్పుడు వాసుదేవరెడ్డిపైనే కేసు నమోదు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి కాగ్ నివేదిక చూస్తే పాలసిలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం కరెక్టా కాదా స్పష్టంగా తెలిసిపోతుందని, అది తెలుసుకోకుండా పరిపాలన చేతకాక అక్రమ కేసుల వైపే ఆలోచిస్తున్న జగన్ ప్రభుత్వానికి పిచ్చి పట్టిందని జగన్‌మోహన్‌రాజు ధ్వజమెత్తారు. ఎపి సిఐడి చంద్రబాబు హయాంలో మద్యం పాలసీలో అవినీతి జరిగిందని, ప్రివిలేజ్ ఫీజు రద్దు వల్ల ప్రభుత్వానికి 1299 కోట్లు నష్టం జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. వాసువేదరెడ్డికి చంద్రబాబు, కొల్లు రవీంద్రపై కేసు నమోదుకు ఫిర్యాదు చేసే స్థాయి ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు మంత్రివర్గ నిర్ణయం మేరకు మద్యం పాలసీ తీసుకొచ్చారని, పాలసీలో తప్పు ఉంటే అక్రమాలు జరిగి ఉంటే జిఒ జారీ చేసిన అధికారి, ప్రభుత్వ కార్యదర్శి అజయ్‌కల్లంరెడ్డిపై ఎపి సిఐడికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. మొదట మద్యం పాలసీలో భాగంగా ప్రివిలైజ్డ్ ఫీజు నిర్ణయంపై కాగ్ పరిశీలన చేసి ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించడం కరెక్టే అన్నారు. అందుకు ప్రభుత్వం సమాధానంగా మద్యం పాలసీలో లైసెన్స్ ఫీజు కంటే 6 రెట్లు అధికంగా అమ్మితే అదనంగా 8 శాతం పన్నుగా ప్రివిలైజ్డ్ ఫీజు కట్టాలని నిర్ణయం తీసుకున్నామని, అయితే ఆ 8 శాతం పన్ను కట్టలేక లైసెన్స్‌దారులు తక్కువ మద్యం విక్రయించే దుకాణాల పేరుతో కొనడం చేశారని, అలాగే పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక నుంచి అక్రమ మద్యం తీసుకొచ్చే విషయాన్ని ప్రభుత్వం పసికట్టి ప్రభుత్వం ఆదాయం కోల్పోకుండా మద్యం పాలసీలో భాగంగా 8 శాతం ఫీజు రద్దు చేసినట్లు నివేదిక ఇచ్చిందన్నారు. ఈ మేరకు మద్యం పాలసీపై కాగ్ ఫైనల్ ముసాయిదాలో ప్రభుత్వ నిర్ణయాన్ని మంచిదని ఆమోదించిందని జగన్‌రాజు గుర్తు చేశారు. అసలు ప్రివిలైజ్డ్ ఫీజు రద్దు వల్ల 1299 కోట్లు ఖజానాకు నష్టం వస్తే జిఒ జారీ చేసిన అజయ్‌కల్లంరెడ్డిపై కేసు నమోదు చేసి వారినుంచి ప్రభుత్వం నష్టపోయిన సొమ్మును వసూలు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం పాలసీలో తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపైన కేసు పెట్టకుండా, సంతకం చేసిన అజయ్‌కల్లం పైన చర్యలు తీసుకోకుండా నాటి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిఐడి కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రి సంతకాలు చేయకుండానే బాధ్యులు ఎలా అవుతారని ప్రశ్నించారు. అందుకే తప్పుడు ఫిర్యాదు చేసిన వాసుదేవరెడ్డిపైనే ఎపి సిఐడి వెంటనే కేసు నమోదు చేయాలని, పరిపాలన చేతకాని వైసిపి సర్కార్ అక్రమ కేసుల వైపు ఆలోచించి విలువైన సమయాన్ని వృథా చేస్తోందని జగన్‌రాజు ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రజలకు మంచిపాలన అందించేందుకు సమయం వెచ్చించాలని హితవు పలికారు.


## వాటర్ ట్యాంక్ భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్



రాయచోటి రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని సుండుపల్లె రోడ్డు పాత మున్సిపల్ ఆఫీసు వద్ద 2.50లక్షల లీటర్ల ట్యాంక్ కాల పరిమితి అయిపోవడం వల్ల ఆ ట్యాంక్ పూర్తిగా నేలమట్టం చేసి దాని స్థానంలో రూ.3.50కోట్ల వ్యయంతో 15లక్షల లీటర్ల కొత్త ట్యాంకు నిర్మాణం కోసం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాయచోటి మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్ బాషా, ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఎటువంటి నీటి కొరత లేకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ఫయాజున్ రెహ్మాన్, కౌన్సిలర్లు గౌస్‌ఖాన్, కొలిమి చాన్, కొలిమి హరూన్, రౌనాక్, హుసేన్, వైసీపీ నాయకులు సయ్యద్ షబ్బీర్, ఫయాజ్ అహ్మద్, ఎస్పీఎస్ రిజ్వాన్, ఇర్ఫాన్, సుగవాసి శ్యాం, జానం రవీంద్ర యాదవ్, పట్టణ అధ్యక్షుడు రియాజున్ రెహాన్, ఐసీఎస్ ఇన్‌ఛార్జి నిసార్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ సతీష్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఏఈ సుబ్బరాయుడు, మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, మున్సిపల్ ఏఈ కృష్ణారెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ నిలువు దోపిడీని అరికట్టండి

### తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో హైదరాబాదు బెంగుళూరు చెన్నై విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్ బస్సుల యాజమాన్యాల నిలువు దోపిడీని అరికట్టాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆర్టీవో కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు ఆయన వినతిపత్రం అందజేశారు పొద్దుటూరు ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు రోజుకు ఒక టికెట్ ధరను నిర్ణయిస్తూ ఇష్టమొచ్చిన రీతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు ఆర్టీసీ బస్సుల కంటే దాదాపు రెండు రెట్లు అధికంగా టికెట్టు ధర వసూలు చేస్తున్నారని వాపోయారు ఎవరైనా ప్రయాణికులు ప్రశ్నిస్తే బస్సు సిబ్బంది ఉమ్మడిగా దాడికి సిద్ధపడుతున్నారని తప్పనిసరి పరిస్థితుల్లో వెళుతున్న ప్రయాణికుల నుండి బస్సు యాజమాన్యాలు నిర్ణయించిన ధరకే చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు దీనికి అంతటికి ఆర్టిసి సర్వీసులు తగినంతగా లేకపోవడం అని తెలిపారు పండుగ సమయాలలోనే కాకుండా శనివారం ఆదివారంలో కూడా అధిక రేట్లతో టిక్కెట్ ధర వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎంతో వేయా ప్రయాసలకోర్చి చదివిస్తున్న పిల్లలను నగరాలలోని విద్యాలయాలకు పంపించాలంటే ప్రైవేటు బస్సు ధరలు భారమవుతుందన్నారు తక్షణమే ప్రైవేటు ట్రావెల్స్ పై ధరల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీవోకు ఆయన ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్టీవో ప్రైవేటు బస్సుల యాజమాన్యాలపై గతంలోనే కేసులు నమోదు చేశామని తిరిగి మరోసారి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒక వారంలోగా ఎలాంటి చర్యలు తీసుకోని పక్షంలో ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజా సంఘాలతో కలిసి అఖిల పక్ష కమిటీ ఏర్పాటు చేసి ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈనెల 27 సోమవారం కడప జిల్లా కలెక్టర్ ను జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఫ్రేషర్స్ డే సంబరాలు

మైదుకూరు నవంబర్ 25, ప్రభాత వార్త...




మైదుకూరు పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించచారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ పి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మైదుకూరు మున్సిపల్ కమిషనర్ వై. రంగస్వామి మరియు మైదుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని చక్కటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మీరు చేరటం మీ అదృష్టమని చదువుతోపాటు ఆటపాటలతో అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థుల భవిష్యత్తును స్వీయ గాత్రంతో విద్యార్థులకు దిశానిర్దేశం చేసి విద్యార్థులను ఉత్సాహాన్ని నింపారు. ఏపీఎస్ఆర్టీసీ మైదుకూరు డిపో మేనేజర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని కలిగి ఉన్నతంగా రాణించాలని తన జీవితంలో జరిగిన ఆటుపోట్లను విద్యార్థులకు ఉదహరిస్తూ లక్ష సాధనంగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంచార జాతుల భూముల ఆక్రమణ పై కేంద్రమంత్రి కి ఫిర్యాదు

ప్రొద్దుటూరు నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీలోని సంచార జాతులకు చెందిన భూముల ఆక్రమణ పై కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి నారాయణ



స్వామికి ఫిర్యాదు చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు సూచన మేరకు శనివారం కడపకు విచ్చేసిన కేంద్రమంత్రి నారాయణ స్వామిని కడప ఆర్ అండ్ బి అతిథి గృహంలో నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు తమకు వ్యవసాయం కోసం ఇచ్చిన భూములను అగ్రవర్ణాల వారికి ఇవ్వడమే కాకుండా అందులో అధికార పార్టీకి చెందిన నాయకులు మాకిచ్చిన భూములలో లేఅవుట్లు వేశారని వివరించారు. ఎస్టి భూములను ఆక్రమించడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సంచార జాతుల వారు తెలిపారు ఎస్టీలకు ఇచ్చిన భూములను ఎలా రద్దు చేశారని, అగ్రవర్ణాలకు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తానన్నారు తిరిగి మరోసారి తనను బెంగుళూరులో కలవాలని సంచార జాతుల వారికి సూచించారు ఈ కార్యక్రమంలో సంచార జాతుల నాయకులు రమణ, గంగాధర్, బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గొర్రె కృష్ణ పాల్గొన్నారు.

## అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రొద్దుటూరు నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రస్తుతం అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలని ప్రముఖ సంస్థ ఫౌండర్ రవిశంకర్ తెలిపారు. శనివారం పొద్దుటూరు మండలం పరిధిలోని పెద్ద శెట్టిపల్లె గ్రామంలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాయ్ ఆఫ్ పర్ఫామెన్స్ మీద వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విధానాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను ఎలా సాధించాలి అనే అంశం, సరికొత్త ఆలోచనలతో కెరీర్ వృద్ధి అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులను చైతన్యపరిచారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి ఓ డైరెక్టర్ శైలు షా ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాకాంతం వివిధ విభాగ అధిపతులు బాలసుబ్బన్న జబీర్ ఆలీ విజయమ్మ అధ్యాపక మరియు విద్యార్థునిల బృందం పాల్గొన్నారు.